


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 23 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి గురువారం 5 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 23 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI THU 5 FEBRUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

### రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

- వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ
- రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు
- క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కో వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు.ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని

- మిగతా 2లో



## ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

- క్యాన్సర్‌పై అవగాహన పెంచాలని మెగాస్టార్ పిలుపు
- నిర్లక్ష్యం వల్లే ముప్పు.. ముందస్తు గుర్తింపుతోనే రక్షణ
- తనకు జరిగిన కోలనోస్కోపీ టెస్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు
- అవగాహన కోసం షార్ట్ ఫిలిమ్స్ తీస్తానన్న చిరంజీవి

- మిగతా 2లో

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది



- అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్... కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
- టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
- తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

పెన్ పవర్ డెస్క్: గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపె

- మిగతా 2లో



## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి
- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
- ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
- వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

- మిగతా 2లో



## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

### ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు
- పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్
- పవన్‌ను బీజేపీ నేతలు 'భిక్షాం దేహీ' అని అడిగారంటూ ఎద్దేవా

- మిగతా 2లో

## 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

- గుర్తింపు మోసాలను అరికట్టేందుకు కేంద్రం చర్యలు
- దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్ల రద్దు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- ఆధార్ భద్రతకు బయోమెట్రిక్ లాక్, ఫేస్ అథెంటికేషన్ ఫీచర్లు
- డేటాబేస్ శుద్ధీకరణలో భాగంగా యూఐడీఏఐ ఈ నిర్ణయం




- మిగతా 2లో


## ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- ఏపీలో తమ నేతలపై దాడులంటూ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు
- మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, దళిత కార్యకర్త హత్యపై విచారణకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆరోపణ
- తమ ఫిర్యాదుపై కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపిన వైసీపీ నేతలు
- ఏపీకి నిజనిర్ధారణ కమిటీని పంపే అవకాశం ఉందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది.బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను

- మిగతా 2లో





## ప్రభుత్వాలు శాశ్వతం కాదు

### రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (వీచీవీ) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో

- మిగతా 2లో



## వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రె న్యూర్లు), ఎంఎస్‌ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై

- మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..




### ఐటీ రంగంలో విస్తరిస్తున్న హెచ్ఐవీ

- 2020-24 మధ్య కాలంలో ఎయిడ్స్ కారణంగా దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది మృతి
- ఏపీలో 32,642 మంది... తెలంగాణలో 11,498 మంది మృతి
- విదేశీ తరహా జీవనశైలి వల్ల ఐటీ రంగంలో విస్తరిస్తున్న వైరస్

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# సామాన్యుడికి అభయం లేని బడ్జెట్!

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దీర్ఘకాలిక ప్రణాళికల్ని చూపిస్తూ.. 'సామాన్యులను ప్రస్తుతానికి ఇలాగే సర్దుకోండి' అన్నట్టు ఉంది. ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ నిలకడగా, పటిష్టంగా ఉంది. కనుక ఆ ప్రభావంతో బడ్జెట్‌లో ప్రజలకు నేరుగా మంచి ప్రయోజనాలు ఉండొచ్చని ఆశించిన వారికి భంగపాటు అయింది. ఈసారి ద్రవ్యలోటుని అదుపులో ఉంచడం, రానున్న రోజుల్లో స్థూల ఆర్థిక వ్యవస్థను బలీయంగా ఉంచడానికి ప్రయత్నించడమన్నవి ప్రాధాన్యతలుగా మారి, సంక్షేమం, ఆర్థిక సమానత్వంతో కూడిన వృద్ధి అన్నవి వెనక బడ్డాయి.. జన సామాన్యానికి కొత్త పథకాలు, అభయం ఇచ్చే హామీలు, కేటాయింపులు లేవు.. దేశీయ మౌలిక వసతులు ఏర్పాటు, పరిశ్రమలకు ఊతం కల్పిస్తూ మూలధన వ్యయం పెంచుతున్నట్లు ప్రకటించారు.. ఆ దిశగా 12 లక్షల కోట్లు ప్రతిపాదన చెయడం ఇదే మొదటిసారి.. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం బాగుంది. కానీ ఎగుమతుల విషయంలో ప్రపంచ పరిణామాల మధ్య ఎంతమేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. బడ్జెట్‌లో తలపెట్టిన హై స్పీడ్ కారిడార్లు, ఖనిజ కారిడార్లు, పర్యాటక రంగంపై ఫోకస్ ద్వారా అవి తెచ్చే లాభాలకు, పరోక్షంగా వాటివల్ల ప్రజలకు, పర్యావరణానికి, హక్కులకు కలిగే నష్టాలతో బేరీజు వేసి వాస్తవ స్థితిని చూడాల్సి ఉంటుంది. విద్యా, నైపుణ్య రంగాలకు కేటాయింపులు బాగానే ఉన్నా, భవిష్యత్‌ని, ఉపాధిలేమి, నిరుద్యోగితని దృష్టిలో పెట్టుకుంటే ఇంకా చాలా అవసరం. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు అవసరమైన స్థాయిలో లేవు.. బడుగు వర్గాల సంక్షేమం కూడా ఆశించిన స్థాయిలో కేటాయింపులను నోచుకోలేదు.. రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెంచాల్సింది. సంపన్నులకు కొంచెం బాధ్యత పెంచి, సామాన్యులకు కొంచెం భారం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మంచి జరిగేది. మొత్తానికి త్రీడీ కళ్లద్దాలతో చూస్తే దారి చివర నున్నటి భవనం. కానీ నడవ దానికి మాత్రం గతుకుల రోడ్డు ఉన్నట్టుంది.

# వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- మొదటి పేజి తరువాయి
సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.60 కోట్ల సాస్కీ నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు.
విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ (ఘూాా=) ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ, కొన్ని కీలకమైన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన ఆరోగ్యం గురించి ఓ ఆసక్తికర విషయాన్ని చిరంజీవి వెల్లడించారు. తాను ఎంతో ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తానని, అయినా ముందుజాగ్రత్తగా కోలనోస్కోపీ పరీక్ష చేయించుకున్నానని తెలిపారు. ఆ పరీక్షలో నాన్-క్యాన్సరస్ పాలిప్స్ (అశీఅ-ఖఅఎవతీశీబం జూశీశ్రీఎజూం) కనపడటంతో వాటిని తొలగించారని చెప్పారు. అయితే, దీనిపై అవగాహన లేని కొందరు జర్నలిస్టులు తనకు క్యాన్సర్ వచ్చిందని, దాని నుంచి బయటపడ్డానని రాశారని, అది వాస్తవం కాదని స్పష్టం చేశారు. క్యాన్సర్‌గా మారే చిన్న అవకాశాన్ని కూడా తీసుకోకూడదనే ఉద్దేశంతోనే ఆ పరీక్ష చేయించుకున్నానని అన్నారు. అలాగే, తాను క్రమం తప్పకుండా పీఎస్ఏ (ఘూాా) వంటి పరీక్షలు చేయించుకుంటూ ఉంటానని తెలిపారు. శరీరం చెప్పే మాటను వినాలని, 'నాకు రాదులే' అనే నిర్లక్ష్యం పనికిరాదని చిరంజీవి గట్టిగా చెప్పారు. తన స్నేహితుడు ఒకరు లంగ్ క్యాన్సర్ బారిన పడినా, తొలిదశలోనే గుర్తించడం వల్ల చికిత్సతో బయటపడి గత పదేళ్లుగా ఆరోగ్యంగా జీవిస్తున్నారని ఉదహరించారు. జీవనశైలి, వాతావరణం, వంశపారంపర్య కారణాల వల్ల ఎవరికైనా క్యాన్సర్ రావొచ్చని, కానీ 90 శాతం కేసుల్లో తొలిదశలో గుర్తిస్తే నయం చేయవచ్చని వివరించారు.
ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించాలని చిరంజీవి కోరారు. 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ (నూఎ) వ్యాక్సిన్ వేయిస్తే, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (ఎవతీఙఅఖఙశ్రీ ఖఅఎవతీ) బారిన పడకుండా 100 శాతం రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారని గుర్తుచేశారు. 45 ఏళ్లలోపు మహిళలు కూడా ఈ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని సూచించారు. తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గర్భాశయ సంబంధిత సమస్యలను కూడా ముందుగానే గుర్తించవచ్చని ఆయన అన్నారు. భారత్‌లో ప్రతి సంవత్సరం 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, ప్రతి నిమిషానికి ముగ్గురు ఈ వ్యాధి బారిన పడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలంటే పోలియో, మశూచి నిర్మూలన తరహాలో క్యాన్సర్‌పై కూడా ఒక ఉద్యమంలా పోరాడాలని పిలుపునిచ్చారు. పొగాకు, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తనవంతు బాధ్యతగా భవిష్యత్తులో షార్ట్ ఫిలిమ్స్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానని చిరంజీవి ప్రకటించారు. ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని కలిసిన కొద్దిరోజులకే కిమ్స్ నుంచి ఆహ్వానం రావడం దైవ సంకల్పంగా భావించానని, అందుకే వెంటనే అంగీకరించానని తెలిపారు.

# 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

గుర్తింపు మోసాలను అరికట్టే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్లకు పైగా వ్యక్తుల ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసినట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద బుధవారం పార్లమెంటుకు తెలిపారు. ఆధార్ డేటాబేస్ కచ్చితత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్ సుమారు 134 కోట్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. మరణించిన వారి ఆధార్ నంబర్లను దుర్వినియోగం చేసి సంక్షేమ పథకాలను పొందడం, ఇతర మోసాలకు పాల్పడటం వంటివి నిరోధించడానికి ఈ డీయాక్టివేషన్ ప్రక్రియ చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు.
ఆధార్ దుర్వినియోగాన్ని తగ్గించడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఖ×ణూ×) అనేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జితిన్ ప్రసాద తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారులు తమ బయోమెట్రిక్స్‌ను లాక్/అన్‌లాక్ చేసుకునే సదుపాయం, లావాదేవీల సమయంలో లబ్ధిదారు భౌతికంగా ఉన్నట్లు నిర్ధారించే 'లైవ్‌నెస్ డిటెక్షన్' ఫీచర్‌తో కూడిన ఫేస్ అథెంటికేషన్, ఆధార్ సెక్యూర్ క్యూఆర్ కోడ్, ఆఫ్‌లైన్ ఈ-కేవైసీ వంటివి అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. వినియోగదారుల ప్రధాన బయోమెట్రిక్ సమాచారాన్ని యూఐడీఏఐ ఎవరితోనూ పంచుకోదని, డేటాను ఎన్‌క్రిప్టెడ్ ఫార్మాట్‌లో భద్రపరచడం తప్పనిసరి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు

- మొదటి పేజి తరువాయి
భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. "వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరఫున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి. నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు.
"మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు" అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, "ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం" అని హెచ్చరించారు.
ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అందుకు అతీతం కాదని స్పష్టం చేశారు. "పిల్లలు గమనిస్తున్నారు, జెన్-జీ తరం చూస్తోంది. ఎదుగుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో పాటు వారిని కూడా ఎదగనివ్వండి. అప్పుడే రేపటి భవిష్యత్తు మనదవుతుంది" అని యువతకు పిలుపునిచ్చారు. కమల్ హాసన్ ప్రసంగానికి సభ్యుల నుంచి మంచి స్పందన లభించింది.

# ఎన్‌హెచ్ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి
కలిసి ఫిర్యాదు అందజేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడులతో పాటు, దళిత కార్యకర్త హత్యకు సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించింది. టీడీపీ శ్రేణులు పథకం ప్రకారమే ఈ దాడులకు పాల్పడ్డాయని, ప్రతిపక్ష నేతలను భౌతికంగా అంతమొందించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఆధారాలుగా అందజేశారు.

సమావేశం అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, మాజీ మంత్రులపై పెట్రోల్ బాంబులతో దాడికి యత్నించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆదిమూలపు సురేష్ విమర్శించారు. కొందరు నేతలు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.
తమ ఫిర్యాదుపై ఎన్‌హెచ్ఆర్‌సీ ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారని వైసీపీ నేతలు తెలిపారు. ఏపీ డీజీపీ నుంచి నివేదిక కోరడంతో పాటు, వాస్తవాలను తెలుసుకునేందుకు ఒక నిజనిర్ధారణ బృందాన్ని రాష్ట్రానికి పంపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఈ బృందంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి, మాజీ మంత్రులు తదితరులు ఉన్నారు. హత్యకు గురైన దళిత కార్యకర్త సల్మాన్ సోదరుడు కూడా తమ గ్రామంలో శాంతిని కాపాడాలని కమిషన్‌ను కోరారు.

# ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

- మొదటి పేజి తరువాయి
సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. నిన్న కేబినెట్ భేటీకి ముందు
చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

- మొదటి పేజి తరువాయి
టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు.
ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బలూచిస్థాన్‌లో జరుగుతున్న తిరుగుబాటు దాడులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తిరుగుబాటుదారుల దగ్గర అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయని, అవి పాక్ సైన్యంలో కూడా లేవని ఆయన జాతీయ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ, తిరుగుబాటుదారుల దగ్గర ఒక్కొక్కటి రూ.20 లక్షల విలువైన రైఫిల్స్, 4,0005,000ల డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్, నైట్ విజన్ డివైసెస్ ఉన్నాయని వెల్లడించారు. "ఇలాంటి రైఫిల్ మన సైన్యంలో లేదు. ఈ అమెరికన్ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు డబ్బు చెల్లిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. బలూచ్ తిరుగుబాటుదారుల నాయకత్వం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉందని, అక్కడి నుంచే తిరుగుబాటుదారులకు మద్దతు అందుతోందని ఆసిఫ్ ఆరోపించారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ పరిమాణం పెద్దది కావడం, తిరుగుబాటుదారులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల భద్రతా బలగాలు కష్టపడుతున్నాయని ఆయన ఒప్పుకున్నారు. పాకిస్థానీ పంజాబీలను బీఎల్ఏ టార్గెట్ చేస్తోందని ఆసిఫ్ తెలిపారు. "వీరితో చర్చలు జరపలేము. పాక్ సైన్యం పూర్తి స్థాయిలో వారిపై దాడి చేస్తుంది" అని హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..

ఏపీ, తెలంగాణల్లో ఎయిడ్స్ మరణాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. గత ఐదేళ్లలో హెచ్ఐవీ బారిన పడి మరణించిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం... 2020-2024 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ కారణంగా చనిపోయారు. వీరిలో తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారి సంఖ్య 44,140గా ఉంది.
ఏపీలో 32,642 మంది చనిపోగా... తెలంగాణలో 11,498 మంది మృతి చెందారు. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ వ్యవస్థ వెల్లడించింది. విదేశీ తరహా జీవనశైలికి అలవాటు పడటం ఐటీ రంగంలో హెఐవీ వ్యాప్తి కావడానికి కారణమవుతోందని తెలిపింది. ఈ రంగంలో హెచ్ఐవీ పరీక్షల సంఖ్యలను పెంచాల్సి ఉందని సూచించింది.

## జాతీయ రహదారిపై నాకా బంద్ నిర్వహించిన పోలీసులు

ఆత్మకూర్ పెన్ పవర్ ఫిబ్రవరి 4.
ఆత్మకూరు సమీపంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నెల్లూరు పాలెం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు.. ఆత్మకూరు డిఎస్పీ కే.వేణుగోపాల్ ఆధ్వర్యంలో సీఐ గంగాధర్, స్థానిక ఎస్సై జిలాని మరియు వారి సిబ్బంది ఈ వాహన తనిఖీలు నిర్వహించారు.. జాతీయ రహదారిపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి వాహనంలోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.. అనంతరం డిఎస్పీ కే.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గారి ఆదేశాలతో తాము ఈ నాకాబంద్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.. ఈ తనిఖీలలో అనుమానస్పద వాహనాలను, వ్యక్తులను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నమని అలాగే నిషేధిత గంజాయి ఇతర మాదకదవ్యాలను అక్రమ రవాణా నివారించే క్రమంలో ఈ తనిఖీలు చేసినట్లు తెలిపారు..



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।




## 77వ గణతంత్ర దినోత్సవం

కలిగిరి పెన్ పవర్ ఫిబ్రవరి 4.
ఈరోజు మన కలిగిరి మండల విద్యాశాఖాధికారి -2 శ్రీ గోళ్ళ సురేష్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన "ఉత్తమ సేవా పురస్కారం" ను నెల్లూరుజిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హిమాన్షు శుక్ల చేతులమీదగా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా కలిగిరి మండలములోని అందరూ మహిళా ఉపాధ్యాయనీ యులు తరపున ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలిగిరి మండలములోని మహిళా ఉపాధ్యాయనీయు లు ఎం శైలజ, వి. శిరీష, కె. సుమతి, కె కళ్యాణి, ఎం .లత, పి. సుకన్య, పి. సుజిత, శ్రీమతి రాఖ. మగ్బుల్, ఎస్. ఉమ, డి అంకమ్మ, . వి మధురవాణి తదితరులు పాల్గొన్నారు

## అల్లీపురం డంపింగ్ యార్డు వద్ద రోడ్డు విస్తరణకు సన్నాహాలు



నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.
నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడూరు రోడ్డులో ట్రాఫిక్ భారీగా పెరిగిన నేపథ్యంలో కీలకమైన హైవే లింక్ రోడ్డు విస్తరణపై చర్చ హైవే నుంచి డంపింగ్ యార్డు వద్ద ఉన్న నందన్ పెట్రోలు బంక్ వరకు రోడ్డు విస్తరించాలని కోరిన సోమిరెడ్డిఇటీవల డంపింగ్ యార్డు వద్ద తరచూ నిలిచిపోతున్న వాహనాలు రెండు నెలల్లో అల్లీపురం ప్రాంత వాసులకు తీరిపోనున్న డంపింగ్ యార్డు కష్టాలు చెత్తను పూర్తిగా తొలగించి డంపింగ్ యార్డు ప్రదేశంలో పార్కు నిర్మించే యోచనలో మంత్రి నారాయణ డంపింగ్ యార్డు బాధల నుంచి తమ ప్రాంతానికి శాశ్వత విముక్తి కల్పించబోతున్న మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





## క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

### -జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.
క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని దర్గామిట్ట ప్రాంతంలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ( ఐ ఆర్ సీ ఎస్) క్యాన్సర్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించిన రజతోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు...నేటి రోజుల్లో క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా భావించినప్పటికీ, సమయానికి గుర్తించి సరైన వైద్యం అందితే పూర్తిగా నియంత్రించవచ్చన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం, పొగతాగడం, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండడం, సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం ద్వారా క్యాన్సర్‌ను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అన్నప్రసాద సేవకు లక్ష రూపాయల డొనేషన్.



శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి,04 :
బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప సమక్షంలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమతి జ్యోతిర్మయి, శ్రీ మనోజ్ దంపతులు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలోని అన్నప్రసాద కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. శ్రీ మనోజ్, శ్రీమతి జ్యోతిర్మయి తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం ఆలయానికి విచ్చేయగా, ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పీఆర్వో రవి స్వామి--అమ్మవార్ల దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దంపతులు ఆలయ అన్నప్రసాద వితరణ కోసం లక్ష రూపాయల విరాళాన్ని డొనేషన్ కౌంటర్‌లో అందజేయగా, ఆలయ ఈవో బాపిరెడ్డి వారి చేతుల మీదుగా విరాళ రసీదు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్ప కుమారుడు తరుణ్, ఆలయ పీఆర్వో రవి సహా ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పాస్టర్ వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా షేక్ సిరాజ్ భాష ఆధ్వర్యంలో సన్మానం

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,ఫిబ్రవరి, 04 :
ఇంటర్నేషనల్ డైరెక్టర్ అండ్ టీవీ స్పీకర్ పాస్టర్ వినయ్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా శ్రీకాళహస్తిలో మైనారిటీ లీడర్ షేక్ సిరాజ్ భాష ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర సంతోష్, పాస్టర్ శాంపాల్, పాస్టర్ జియోమణి, పాస్టర్ మణిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు లాలు ఇమ్మానియేల్, మీ



జాన్ సాహెబ్, రషీద్ భాయ్, రఫీ భాయ్, కాలేశా తదితర ప్రముఖులు పాల్గొని వినయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, మరెన్నో ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## శివరాత్రి ఉత్సవాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించిన ఆలయ ట్రస్ట్ బోర్డు.





శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఫిబ్రవరి ,04:
ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆహ్వానించారు. బుధవారం మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనకు అధికారిక ఆహ్వాన పత్రికతో పాటు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్‌కు వేదాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పగడాల మురళీతో పాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవాణి,పద్మావతి డిగ్రీ విద్యార్థులకు రైజింగ్ స్టార్ అవార్డులు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 04,
గంగవరం మండలం లోని శ్రీవాణి,పద్మావతి డిగ్రీ విద్యార్థులకు యూనివర్సిటీ ప్రకటించిన రైజింగ్ స్టార్ అవార్డులకు ఐదు మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ అవార్డులకు గత సంవత్సరం డిగ్రీ పూర్తిచేసి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు




ఎంపికయ్యారని అన్నారు. ఇందులో బీఎస్సీ గ్రూపుకు చెందిన హారతి 92శాతం,ఆఫ్రిన్ 91, బీసీఏ గ్రూపుకు చెందిన లక్ష్మి 93,బీకాం సిఏకు చెందిన మానస 95, అనూశ్రీ 91,బీఎస్సీ హార్టికల్చర్ కు చెందిన 94శాతం సాధించి యూనివర్సిటీ ప్రకటించిన అవార్డులకు ఎంపికయ్యారు. ఇందుకు ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో కళాశాల చెందిన ఐదు మంది విద్యార్థులకు యూనివర్సిటీ విసి నర్సింగ్ రావు, ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ విజయ్ భాస్కరరావు, ఎస్వి యూనివర్సిటీ రెక్టార్ అప్పారావు, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ భూపతి నాయుడు,ఎస్వీ యూనివర్సిటీ డీన్ చినరాయుడు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అభినందించారు.

## మథర్ థెరిసా కళాశాల విధ్యార్థుల అనితర విజయం

పలమనేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 04,
2023-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని మథర్ థెరిసా విద్యార్థులు విజయడంకా మ్రోగించారు. కళాశాల్లో ఉన్న వివిధ కోర్సుల్లో అకడమిక్ పరంగా ఉన్నత ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎస్వీ యూనివర్సిటీ డీన్ రిజిస్టర్ మరియు వైస్ ఛాన్సలర్ బుధవారం జరిగిన



యూనివర్సిటీ వేడుకలలో అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఇందులో ఎ.ఎన్.చందన(బిసిఎ), కె.చందన(బి.కాం),జి.రమ్యశ్రీ (బి.ఎస్సీ)హర్షిత (బీబీఏ)లను ఈ సందర్భంలో విజయానికి కారకులైన విద్యార్థులను అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన రావు, కరస్పాండెంట్ డా.రవీంద్రబాబు,చైర్మన్ ఎం.సునీల్ మరియు అకడమిక్ అడ్వైసర్ డాక్టర్ ఆర్.రాజేంద్రరెడ్డి అభినందించారు.

## శ్రీకాళహస్తీశ్వర శివరాత్రి ఉత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడికి అధికారిక ఆహ్వానం

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి, 04 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబికా దేవి శివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అధికారికంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాపి రెడ్డి కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు సభ్యులు కొప్పెర్ల నాగరాజు, గోపీనాథ్ రాఘవయ్య, మురళి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, రాజా, దేవస్థానం అర్చకులు, వేద పండితులు రాఖీ స్వామి, శివకుమార్ స్వామి, సుధాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.






# గూండాగిరీకి అడ్డుకట్ట వేయాలి

**- మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన.**



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి,04 :
తిరుపతి జిల్లాలోని మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యానికి చెందిన గూండాలు విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కొగిలి మునిచందు మాట్లాడుతూ --- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు వెళ్తున్న ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎస్. అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ కుమార్‌పై దాడి చేసి కిడ్నాప్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన యూనివర్సిటీని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని, విద్యార్థులకు యాజమాన్యం చెల్లించాల్సిన కోట్లాది రూపాయలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.
విద్యను అందించాల్సిన యూనివర్సిటీ గూండాలను వినియోగించి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. గతంలో హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖ నోటీసులు ఇచ్చి పెనాల్టీలు విధించినప్పటికీ ఎలాంటి మార్పు లేదని తెలిపారు. కిడ్నాప్ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. అలాగే విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి, సిపిఐ పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, సిపిఎం నాయకులు పుల్లయ్య, గురవయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, అభి, సల్మాన్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు గురవయ్య, నాగరాజు, రాజా, చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- 120 మందికి పరీక్షలు**



శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి, 04 :
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్, శ్రీకాళహస్తి సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ యం. వెంకట రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి సహకరించిన డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో మొత్తం 120 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలపై వైద్యులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు అశోక్ గాంధీ, పవన్ కుమార్, డిసౌజ ఆదినారాయమూర్తి పాల్గొనగా, బ్యాంక్ సిబ్బంది గౌతమీ, శ్రీనివాస్, అనూష, సాయి అఖిల్, ఏజ్ధన్, అప్రైజర్ నాగరాజు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# వైయస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయండి- బల్ల హరి

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,4:
మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని సర్వేపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బల్ల హరి పిలుపునిచ్చారు. బుధవారం డీసీసీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మనుబోలు పద్మావతి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా అక్కంపేట గ్రామంలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో వైయస్ షర్మిల రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండివైఖరిని నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ యాత్రలో మండల ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అక్కంపేట గ్రామంలో నేరుగా రచ్చబండ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడతారని పేర్కొన్నారు. పేదలకు అన్నం పెట్టే ఉపాధి హామీ పథకం స్వరూపాన్ని మార్చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో భాగంగానే వైయస్ షర్మిల రెడ్డి అక్కంపేటకు విచ్చేస్తున్నారని బల్ల హరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మండల అధ్యక్షులు అల్లూరు రమణయ్య, పాలెపు కృపానందం, వెంకటేశ్వర్లు, నవకోటి లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.


# నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ట్రిమ్బుల్ టెక్లా సాంకేతిక సదస్సు



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,4:
గూడూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ట్రిమ్బుల్ టెక్లా స్టీల్ స్ట్రక్చర్స్,సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు కెరీర్ అవకాశాలు" అనే అంశంపై మంగళవారం సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్ క్రస్ట్ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈఓ ఎం. వేణుగోపాల్ రెడ్డి, బీడీఎం బి. బాల కోటయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ట్రిమ్బుల్ టెక్లా సాఫ్ట్‌వేర్ ద్వారా స్టీల్ నిర్మాణాల డిజైన్, డీటైలింగ్, బిల్ ఆఫ్ మెటీరియల్స్ (బి ఎం ఓ) తయారీ, అంతర్జాతీయ ప్రమాణాలు, అలాగే సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న కెరీర్ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వై. వినయ్‌కుమార్, డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ, ప్రిన్సిపాల్ డా. కె. విశ్వక్సేన రెడ్డి హాజరై మాట్లాడుతూ, నేటి నిర్మాణ రంగంలో ఆధునిక సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం అత్యంత అవసరమని, ఇలాంటి సాంకేతిక కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కె. శివకుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, ఏఓ ఎం. కొండ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సంగం మండల జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాలపై హౌసింగ్ ఈఈ మోహన్ రావు తనిఖీలు

సంగం పెన్ పవర్ ఫిబ్రవరి 4.
సంగం మండలంలోని పలు జగనన్న కాలనీలను హౌసింగ్ శాఖ ఈఈ మోహన్ రావు సందర్శించి, ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అధికారులతో కలిసి నిర్మాణ నాణ్యత, మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 'ఆప్షన్--3' కింద కాంట్రాక్టర్లు నిర్మించిన ఇళ్లలో నాణ్యతా లోపాలు ఉన్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు ఈఈ మోహన్ రావు తెలిపారు. ఈ తనిఖీల్లో మొత్తం 6,980 ఇళ్లలో నాణ్యత లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ లోపాలకు సంబంధించి 141 ఏజెన్సీలను బాధ్యులుగా గుర్తించగా, అందులో 67 ఏజెన్సీలు పనులు సరిచేయడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. అటువంటి ఏజెన్సీలపై పోలీసు కేసులు నమోదు చేసి, వారి నుండి ఖర్చును రికవరీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు వేగంగా పనులు చేపడుతున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో 20,468 ఇళ్లను పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులు చేస్తున్నారని చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 'ఆవాస్ ప్లస్' పథకం కింద మరో 6,000 ఇళ్లకు సంబంధించిన సర్వే పూర్తయ్యిందని, ఈ నెల 13వ తేదీ లోపు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నట్లు ఈఈ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ గౌస్ మొహిద్దీన్ ,సిబ్బంది పాల్గొన్నారు.





# నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు ఆయిల్ కంపెనీలపై తూనికల శాఖ విస్తృత తనిఖీలు

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.
గతంలో కృష్ణపట్నం పోర్ట్ లో ఆయిల్ కంపెనీలపై ఆరోపణలు ఉన్నాయని ఈరోజు తూనికల శాఖ డిప్యూటీ కంట్రోలర్ ఈ ఇసాక్ ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఆయిల్ కంపెనీలో ఉన్న వే బ్రిడ్జిలు తరిఇతర అంశాలన్నీ పరిశోధించారు. డిప్యూటీ జనరల్ మాట్లాడుతూ ఆయిల్ కంపెనీలలో వే బీచ్లు మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కంపెనీల యాజమాన్యాలని హెచ్చరించారు.

# తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీపై జనసేన నేత అంజూరు చక్రధర్ తీవ్ర ఆరోపణలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి, 04 :



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో నెయ్యి స్థానంలో రసాయనాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిపిన నెయ్యిని ఉపయోగించి కల్తీ లడ్డూలు తయారు చేశారని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆరోపించారు. ఈ చర్యతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, హిందూ సంప్రదాయాలు అపవిత్రం అయ్యాయని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిట్ దర్యాప్తులో లడ్డూ తయారీలో ఒక్క చుక్క ఆవుపాలు కూడా లేకుండా కృత్రిమ నెయ్యిని వినియోగించినట్లు స్పష్టంగా వెల్లడైనప్పటికీ, వైసీపీ నేతలు ఈ వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి ఉపయోగించలేదని మీరు అలిపిరి మెట్ల వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమా? కల్తీ జరిగిందని మేము ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాం," అని సవాల్ విసిరారు. కల్తీ నెయ్యి దోపిడీని బట్టబయలు చేసిన శ్రీ పవన్ కళ్యాణ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తిరుమల లడ్డూ కల్తీ నిజమని వైసీపీ ఇప్పటికైనా అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం...

**-ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,4:
గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనరల్ బాడీ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సమావేశానికి గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో నియోజకవర్గానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సూచించారు. అలాగే రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో 13 మంది అరెస్ట్.

**- ఏ ఎస్ పి రవి మనోహరాచారి.**

తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 4.
తిరుపతి కలెక్టర్ కార్యాలయం సమీపంలోని లెమన్ ట్రీ హోటల్ ఎదుట ఈనెల మూడున జరిగిన కిడ్నాప్ కేసులో 13 మంది నిందితులను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టినారు తిరుచానూరు పోలీసులు. అలాగే వారి వద్ద నుండి మూడు కార్లను ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుపై తిరుపతి ఎస్పీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఏ ఎస్ పి రవి మనోహర చారి మాట్లాడుతూ..... విద్యార్థి సంఘం నాయకులను ఇరువురిని కిడ్నాప్ చేయడంతో మాకు ఫిర్యాదు అందిందని తెలిపారు. కిడ్నాప్ గురైన ఇరువురి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీంలుగా ఏర్పడి గంటల్లోనే కిడ్నాప్ కు గురైన బాధితులను కొంతమంది కిడ్నాపర్లను పట్టుకోవడం జరిగిందన్నారు. బుధవారం కూడా కొంతమందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పారిపోయిన మరికొందరిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. అలాగే విద్యార్థి సంఘం నాయకులు వినోద్ అక్బర్ లు కళాశాల సిబ్బందిని డబ్బులు డిమాండ్ చేసినట్లు పి ఆర్ ఓ సతీష్ చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కౌంటర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డబ్బు డిమాండ్ చేసిన విషయాన్ని కూడా విచారిస్తున్నాం. నిందితులుగా పట్టుబడిన బౌన్సర్లు ఉండడంతో బౌన్సర్లను స్వీయ రక్షణ కోసమే ఉపయోగించాలని, క్రిమినల్ వ్యవహారాలలో పాల్గొనకుండా ఉండేటట్లు చూడాలన్నారు. బౌన్సర్లకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బౌన్సర్లకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని పూర్తిగా తెలుసుకొని చేర్చుకోవాలన్నారు.



# విద్యార్థి నాయకులపై కౌంటర్ కేసులు ఎత్తివేయాలి

## --అక్రమంగా వసూలు చేసిన 26 కోట్లు ఫీజును తిరిగి చెల్లించాలి. --రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్.




తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 4.

మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోద్ లపై నమోదు చేసిన కౌంటర్ కేసులను పోలీసులు ఎత్తివేయాలని, నిందితుడు మోహన్ బాబు, మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని తిరుపతిలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్, ఎన్ ఎల్ ఎస్ ఏ, ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు ఆధ్వర్యంలో బుధవారం నాడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశ తీర్మానాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం మీడియాకు విడుదల చేశారు.మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ 26 కోట్లను తక్షణం విద్యార్థుల కుటుంబాలకు చెల్లించాలని, ప్రధాన నిందితులు మోహన్ బాబు, మంచు విష్ణు లతోపాటు ఘటనలో ఉన్న బౌన్సర్లు, ఇతర దోషులను అరెస్టు చేసి జైలుకు పంపాలని సమావేశం తీర్మానించింది. విద్యార్థులపై జరిగిన దాడి కిడ్నాప్ తదితర చర్యలను నిరసిస్తూ అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు బాలాజీ కాలనీలోనే జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మోహన్ బాబు మంచు విష్ణు లో దిష్టిబొమ్మలను దగ్ధం చేయటం జరుగుతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.శుక్రవారం నాడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలలో విద్యాసంస్థల బంద్ జరుగుతుందని తిరుపతిలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు బందుకు సంఘీభావం ప్రకటించి మూసివేయాలని నేతలు యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, సిపిఐ ఎంఎల్ తిరుపతి నగర కార్యదర్శి పి వెంకటరత్నం,ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య మాట్లాడుతూ మోహన్ బాబు విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల వద్ద అక్రమంగా 26 కోట్ల రూపాయలు ఫీజులు పేరుతో వసూలు చేయడాన్ని ప్రశ్నిస్తే కిడ్నాప్ చేస్తారా? అని ప్రశ్నించారు. మోహన్ బాబు నీచ సంస్కృతిని మానవతావాదులందరూ కూడా ఖండించాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థలో రౌడీలు, గుండాలు, బౌన్సర్లను పెట్టుకొని ప్రశ్నించిన వారిపై బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ను, యూనివర్సిటీ విద్యార్థినేత వినోద్ ను మోహన్ బాబు యూనివర్సిటీకి సంబంధించిన వారు వాహనాల్లో వచ్చి కిడ్నాప్ చేసి నేతలను తీవ్రంగా కొట్టారని, మోహన్ బాబునే ప్రశ్నించేంత గొప్ప వాళ్లా??? మా మాట వినకపోతే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. కిడ్నాప్ జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ గారి దృష్టికి, అడిషనల్ ఎస్పీ గారు, కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడంతో కిడ్నాప్ విషయాన్ని సీరియస్ గా తీసుకొని కిడ్నాపర్లను పట్టుకొని... బాధితులను పోలీసులు రక్షించారని అన్నారు. ఫిర్యాదు చేసిన గంటలలోనే కిడ్నాపర్ల ను పట్టుకొని విద్యార్థి నేతలను కాపాడినందుకు కలెక్టర్, ఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రౌండ్ టేబుల్ సమావేశంలో అభినందనలు తెలియజేశారు.కిడ్నాప్ కు పాల్పడిన యూనివర్సిటీ పీఆర్వో సతీష్ ను, బౌన్సర్లను ఈ సంఘటనకు కారకులైన మోహన్ బాబును, కుమారుడు విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నేతలపై తప్పుడు ఆరోపణలతో పెట్టిన కౌంటర్ కేసులను ఎత్తివేయాలని, విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.26 కోట్ల లను తిరిగి చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. వివాదాలకు కారణమవుతున్న మోహన్ బాబు యూనివర్సిటీ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోహన్ బాబు విద్యా సంస్థల వద్ద ప్రవైట్ వ్యక్తులు హాస్టల్ నిర్మాణం చేసుకోవాలంటే ముందుగా మోహన్ బాబు పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి నెలా హాస్టల్ యజమానులు ఒక్కొక్కరు యాభై వేల రూపాయలు మోహన్ బాబుకు చెల్లించాలని తెలిపారు.కిడ్నాప్ కు గురైన అక్బర్, వినోద్ మాట్లాడుతూ సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు తక్షణం స్పందించి పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎస్పీ, ఏ ఎస్ పిలు తక్షణం స్పందించిన ఫలితంగా ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థి సంఘాలుగా పోరాడుతూనే ఉంటామని తెలిపారు. తమకు అండగా నిలిచిన విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నగేష్, బీసీ సంక్షేమ సంఘం అఖిలభారత నాయకులు ఆల్ మెన్ రాజు, తిరుపతి స్థానిక హక్కుల పోరాట కమిటీ నాయకులు డిఎంసి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, ఎన్ ఎల్ ఎస్ ఏ అధ్యక్షులు సుందర్రాజు, జై భారత్ నేషనల్ పార్టీ స్టూడెంట్ విభాగం అధ్యక్షులు భార్గవ్ సాయి, తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నేతలను కిడ్నాప్ చేసినంత మాత్రాన, మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం చేసిన తప్పుల నుండి తప్పించుకోలేరని అన్నారు. గత రెండు, మూడు సంవత్సరాలు నుండి విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, నన్ను ఎవరూ ఏమి చేసుకోలేరు అనే గర్వంతో మోహన్ బాబు చెప్పడాన్ని ఆయన అహంకారాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. వీరి మోసాలను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేస్తామని, వీరి ఆటలు కొనసాగనీయమని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రేపు ఉదయం 10 గంటలకు జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మోహన్ బాబు దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం చేపట్టాలని, ఆరో తేదీ విద్యాసంస్థలు బంద్ నిర్వహించాలని తీర్మానించినట్లు ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, సిపిఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచులయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు జయచంద్ర, జిల్లా కార్యదర్శి పి. సాయి లక్ష్మి, సిఐటియు జిల్లా నేతలు జి.బాలసుబ్రమణ్యం, పి. మునిరాజా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ నరేంద్ర, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి.బుజ్జి, ఎన్.మాధవ్, రైతు సంఘం జిల్లాకార్యదర్శి పి.హేమలత,ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రణీత్,ఎస్.ఎఫ్. ఐ నేతలు రవి,మహేష్ బాబు,నరసన్న తదితరులు పాల్గొన్నారు.



## వేలవేడులో బాల్య వివాహాల నిరోధంపై

# అవగాహన సమావేశం

శ్రీకాళహస్తి రూరల్ ,పెన్ పవర్, ఫిబ్రవరి ,04 :

వేలవేడు గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు అంగన్వాడీ టీచర్లు, మహిళలతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ హరిత మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండని బాలిక, 21 సంవత్సరాలు నిండని బాలుడు వివాహం చేసుకుంటే దానిని బాల్య వివాహంగా చట్టం గుర్తిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శివరాత్రి వంటి పండుగల సమయంలో బాల్య వివాహాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, చట్టంతో పాటు సామాజిక దృక్పథంలో మార్పు తీసుకురావడం అత్యంత అవసరమన్నారు. బాలికలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను వారికి అందేలా చేయడం, యుక్త వయస్సు పిల్లలతో సంఘాలు ఏర్పాటు చేసి అవగాహన పెంపొందించడం, 18 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశాలల్లో కొనసాగేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

బాల్య వివాహాలకు పేదరికం, సాంప్రదాయాలు, అధిక సంతానం, వరకట్న సమస్య, నిరక్షరాస్యత, సామాజిక భద్రత లేకపోవడం, బాలల హక్కులపై అవగాహన లేకపోవడం వంటి అంశాలు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి కో-కన్వీనర్ రామచంద్ర, మహిళా సంరక్షణ కార్యదర్శి తులసి, అలాగే ముద్దుముడి, ఎర్రగుడిపాడు, ఓరందూరు, అక్కుర్తి, ఉడుములపాడు, గంగులపూడి, ఓబులాయిపల్లి గ్రామాల నుండి అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.





## ఆత్మీయుడు పొట్టేపాలెం శీనయ్య ఆకస్మిక మృతి పట్ల మంత్రి ఆనం తీవ్ర సంతాపం

ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గా పొట్టేపాలెం మాజీ సర్పంచ్ గా..ఆనం కుటుంబానికి అత్యంత ఆత్మీయుడుగా..సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న.. ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి ఆకస్మిక మృతి పట్ల మంత్రి ఆనం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు కోటప్పకొండ లో అధికారిక కార్యక్రమాల దృష్ట్యా..మంత్రి ఆనం కుటుంబసభ్యులకు.. కుమారుడు అచ్యుత్ రెడ్డి కి స్వయంగా ఫోన్ చేసి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

తెలుగుదేశం పార్టీ ఓ సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని మంత్రి ఆనం పేర్కొన్నారు



## హాస్టల్ బిల్డింగ్ నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య.

చంద్రగిరి, పెన్ పవర్, ఫిబ్రవరి 4.

చంద్రగిరి మండలంలోని రంగంపేటలో ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న విద్యార్థి బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు . చంద్రగిరి పోలీసుల వివరాలు మేరకు.... ఒంగోలు జిల్లాకు చెందిన బాలాజీ (20)అనే విద్యార్థి మోహన్ బాబు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యనభ్యసిస్తున్నాడు. అయితే సమీపంలోని రంగంపేట ఓ ప్రైవేటు హాస్టల్లో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. మంగళవారం రాత్రి బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడే ఉన్న స్నేహితులు గమనించి విద్యార్థిని హాస్పిటల్కు తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించడంతో మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించినట్టు తెలియజేశారు. కాగా బాలాజీ కుటుంబ సభ్యులు సమస్యల వల్లే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి పోలీసులు తెలిపారు.

# రామాలయంలో చోరీ

కలువాయి పెన్ పవర్ ఫిబ్రవరి 4. నెల్లూరు జిల్లా కలువాయి మండలం తోపుగుంట అగ్రహారం గ్రామంలోని రామాలయంలో అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు. అమ్మవారి మెడలో ఉన్న అర సవర తాళిబొట్టు, ఆలయంలోని సుమారు 1 కేజీ వెండి వస్తువులు, అలాగే హుండీలోని రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లి పరారయ్యారు. ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి ఈ ఘటనను గమనించి గ్రామస్తులకు సమాచారం అందించగా, వెంటనే కలువాయి ఎస్సై కోటయ్య కు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఇటీవలి కాలంలో కలువాయి మండల పరిధిలో వరుసగా దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతుండటంతో భక్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఆలయాలు లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతుండటం భద్రతా వ్యవస్థలపై ప్రశ్నలు లేపుతోంది. వరుస దేవాలయాల దొంగతనాలను అరికట్టడంలో పోలీస్ శాఖ విఫలమవుతోందా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ప్రత్యేక నిఘా, రాత్రివేళ పట్రోలింగ్ పెంచి దొంగల ముఠాలను పట్టుకోవాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



# ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి మృతి పట్ల విపిఆర్ దంపతుల సంతాపం

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి ఆకస్మిక మృతి పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శ్రీనివాసులు రెడ్డి మృతి తీరని లోటని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓ సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శ్రీనివాసులు రెడ్డి చేసిన శ్రమ ఎనలేనిదని ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని పేర్కొన్నారు.శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# ప్రజలు తిరస్కరించినా తీరు మార్చుకోని వైసీపీ నేతలు - నలిశెట్టి శ్రీధర్



ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4.

ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్ అనంతసాగర్ మండలం సోమశిల గ్రామంలోని సోమేశ్వర ఆలయ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తిరస్కరించినా వైసిపి నేతలకు జ్ఞానోదయం కలగకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అంద పాతాళానికి నెట్టి, అభివృద్ధికి ఆనవాళ్లు లేకుండా చేసిన నాటి ప్రభుత్వం గత ఐదేళ్ల అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రం ఆదోగతి పాలయ్యిందని చెబుతూ, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్న సమయంలో వైసీపీ నాయకుల వ్యవహారం అడ్డగోలుగా ఉందని, పద్ధతి మార్చుకోకపోతే అధోగతి పాలవడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ మండల జనసేనఅధ్యక్షులు ఉదయగిరి రవి, కార్యదర్శి నరసింహ రాయల్, నాయకులు మొత్తం శెట్టి కృష్ణా పాల్గొన్నారు

## లండన్ లో మంత్రి నారాయణ బృందం రెండో రోజు పర్యటన

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4

లండన్ స్ట్రాట్ ఫోర్డ్ లోని క్వీన్ ఎలిజబెత్ ఒలింపిక్ పార్క్ ను సందర్శించిన మంత్రి నారాయణ బృందం2012 లో ఒలింపిక్ గేమ్స్ కోసం నిర్మించిన పార్క్ లోని పలు క్రీడా పార్కులు పరిశీలించిన మంత్రి నారాయణలండన్ స్టేడియం,లండన్ ఆక్వాటిక్స్ సెంటర్,హైడ్ పార్క్, లీ వ్యాలీ వేలోపార్క్ ల నిర్మాణాలు అధ్యయనం చేసిన మంత్రి,అధికారులుఒలింపిక్స్ ప్రధాన క్రీడలైన ఫుట్ బాల్,రగ్బీ, బేస్ బాల్ గేమ్స్ నిర్వహించిన లండన్ స్టేడియం లో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమరావతిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సంబంధించి ఆయా స్టేడియంలు పరిశీలించిన మంత్రి నారాయణ రెండు రోజుల లండన్ పర్యటన ముగించుకుని ఖతార్ బయలుదేరిన మంత్రి నారాయణ బృందంమంత్రి నారాయణ వెంట విదేశాల్లో పర్యటిస్తున్న మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్





# ఉరివేసుకుని విద్యార్థి మృతి.

తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 4.

తిరుపతి పట్టణంలోని బ్లిస్ హోటల్ సమీపంలో ఉన్న బాలాజీ నర్సింగ్ హాస్టల్లో ఓ విద్యార్థి ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈస్ట్ పోలీసుల వివరాల మేరకు..... తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం విరసంబేడు గ్రామానికి చెందిన రమణయ్య కుమార్తె భీష్మాంజలి (19) నగరంలోని ఎస్బిఐ కాలనీలో ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో కార్డియాలజీ విభాగం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అయితే బ్లిస్ హోటల్ సమీపంలోని బాలాజీ నర్సింగ్ హాస్టల్లో ఉంటోంది. తోటి విద్యార్థులు కళాశాలకు వెళ్లగా ఒంటరిగా ఉన్న భీష్మాంజలి ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. హాస్టల్ సిబ్బంది ఈస్ట్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. కాగా కళాశాల ప్రిన్సిపాల్ వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందన్నట్లు సమాచారం. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తిరుపతి ఈస్ట్ ఎస్సై హేమాద్రి తెలిపారు.

## ఆదమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 4.



మన దామరమడుగు గ్రామం, అరుంధతి వాడికి చెందిన గోవిందు ఆదమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి, వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 10,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఎమ్మెల్యే సూచన మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కర్ణ శేషు బెజవాడ కిషోర్ పీతలు చిన్న స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు గరిపాటి చంద్రమోహన్ , గరికపాటి వినోద్ , తాటిపర్తి ఆదిశేషు, దారా చిన్నయ్య స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.



# ప్రగతి సేవా సంస్థ వితరణ

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,4:

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో 'డా. సి.ఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని' కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద ప్రజలకు వైద్య నారాయణుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ సి.ఆర్. రెడ్డి పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. జనార్ధన్ రెడ్డి, డా. రోహిణి ల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ బాధితులైన 30 మందికి ప్రతినెల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇది తమ సంస్థ చేపట్టిన లైఫ్ టైం ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలవడం గర్వకారణమని తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రగతి సేవా సంస్థకు అందించిన డా. జనార్ధన్ రెడ్డి, డా. రోహిణి గార్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు పయ్యావుల మురళి నాయుడు, వాచ్ షాప్ రాము కుమార్ నాయుడు, పచ్చ శ్యాం, డిష్ నాగరాజు, గోల్డ్ షాప్ మల్లికార్జున్, నాగేంద్ర, వెంకట్రావు, హాస్పిటల్ స్టాఫ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం భారతీయ జనతా యువ మోర్చా జోనల్ ఇంచార్జి గా లెక్కల రాజశేఖర్ రెడ్డి

( పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 4 వింజమూరు )

ఏబీవీపీ కార్యకర్త నుంచి జోనల్ ఇన్‌ఛార్జ్ వరకు..

?బీజేవైఎం కోస్తా జోన్ ఇంచార్జ్ గా లెక్కల రాజశేఖర్ రెడ్డి నియమించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సునీల్ రెడ్డి.భారతీయ జనతా యువమోర్చా (దీజీవీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కు చెందిన యువనాయకుడు లెక్కల రాజశేఖర్ రెడ్డికి కీలక బాధ్యతలు దక్కాయి. యువమోర్చా కోస్తా జోన్ (జఝీఝీశ్రీ ్గశీఅవ-3) ఇన్‌ఛార్జ్‌గా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

?విద్యార్థి దశ నుంచే పోరాట పటిమ:

రాజశేఖర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే జాతీయ భావజాలంతో పనిచేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీవూ)లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి విద్యార్థి సమస్యలపై పోరాడారు. 2014 నుండి భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కరోనా కష్టకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్టీ ఆదేశాల మేరకు వింజమూరు జడ్పిటిసి (్గూజ) అభ్యర్థిగా పోటీ చేసి, క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేశారు.?నేతల సహకారానికి కృతజ్ఞతలు:ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలక బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ (్రాఎచీ) మాధవ్ గారికి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి గారికి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ గారికి నెల్లూరు జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గారికి, శ్రీ నాగోతు రమేష్ నాయుడు గారికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

?గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం:

“రాబోయే రోజుల్లో భారతీయ జనతా యువమోర్చాను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని,కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.అభినందనలు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి: -

భారతీయ జనతా యువ మోర్చా జోనల్ ఇంచార్జి గా నియమితులు అయినా లెక్కల రాజశేఖర్ రెడ్డి కి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్ లో మంచి పదవులు రావాలి అని ఆకాంక్సించారు.పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని అన్నారు వింజమూరు మండలం కు చెందిన రాజశేఖర్ రెడ్డి కి ఈ పదవి రావడం తమకు ఆనందం గా ఉందన్నారు.

?ఈ నియామకం పట్ల జిల్లాలోని పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు




01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# మోహన్ బాబు, విష్ణులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్-సినిమాల్లో కాదు... నిజ జీవితంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,4:

విద్యార్థి సంఘాల నేతలను కిడ్నాప్ చేసి అక్రమంగా నిర్భందించిన సినీ నటులు మంచు మోహన్ బాబు, మంచు విష్ణులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు యాదాల సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించినందుకు, తిరుపతి కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యూఐ నాయకులను బౌన్సర్లతో కిడ్నాప్ చేసి మోహన్ బాబు ఫామ్ హౌస్‌లో అక్రమంగా నిర్భందించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.మోహన్ బాబు సినిమాలకు మాత్రమే కలెక్షన్ కింగ్ కాదని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో కూడా కలెక్షన్ కింగ్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత ఏడాది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సుమారు 27 కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఈ ఏడాది కూడా అదే విధంగా అధిక ఫీజుల వసూళ్లు కొనసాగిస్తున్నారని తెలిపారు. అన్యాయ వసూళ్లను నిలువరించాలని ప్రశ్నిస్తే దాడులు చేయడం, కిడ్నాప్‌లకు పాల్పడటం తగునా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నో కేసులు, వివాదాలు ఉన్న మోహన్ బాబు కళాశాలలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సునీల్, ఏఐవైఎఫ్ నాయకులు కరిముల్లా, వెంకటేష్, చైతన్య రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మోహన్, రిజ్వాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ...బూతులతో రాజకీయాలు

**గుంటూరు, ఫిబ్రవరి 4, పెన్ పవర్** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల విజయం తర్వాత అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాల్సిన సమయంలో.. వీధుల వెంట జరుగుతున్న దాడులు, ప్రతిదాడులు రాష్ట్ర భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. ముఖ్యంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్‌ల చుట్టూ తిరుగుతున్న తాజా పరిణామాలు ప్రజాస్వామ్యవాదులను విస్మయానికి గురిచేస్తున్నాయి.నిన్న అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాల్సింది పోయి, బూతులతో కూడిన విమర్శలు చేయడం ఖచ్చితంగా గర్హనీయం. దీనిపై టీడీపీ శ్రేణులు భగ్గుమనడం సహజమే అయినప్పటికీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆయన ఇంటిపై దాడి చేయడం సమర్థనీయం కాదు. పోలీసులు రంగప్రవేశం చేసి అంబటిని అరెస్ట్ చేయడంతో ఆ వివాదం ముగిసిందనుకున్న తరుణంలో, నేడు మరో కొత్త మంట రాజుకుంది.మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ చేసిన విమర్శలను సాకుగా చూపి టీడీపీ శ్రేణులు ఆయన ఇంటికి నిప్పు పెట్టడం అత్యంత దారుణమైన విషయం. అంబటి చేసిన వ్యక్తిగత దూషణలతో పోలిస్తే, జోగి రమేశ్ చేసినవి రాజకీయ విమర్శలుగానే పరిగణించవచ్చు. కానీ, చిన్న విమర్శను కూడా సహించలేక ఇళ్లకు నిప్పు పెట్టే స్థాయికి రాజకీయాలు దిగజారడం ఆందోళనకరం. "వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలపై విసుగు చెందే ప్రజలు టీడీపీకి పట్టం కట్టారు. మళ్ళీ అదే పద్ధతులను టీడీపీ కేడర్ అనుసరిస్తే.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏముంటుంది?" అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య ప్రజల నుంచి వినిపిస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవజ్ఞుడు, సంయమనం పాటించే వ్యక్తి. ఆయన ఎప్పుడూ అభివృద్ధి, వ్యవస్థల ప్రక్షాళన గురించి మాట్లాడుతుంటారు. అయితే, పార్టీ కేడర్ మాత్రం నాయకుడి మౌనాన్ని 'చేతగానితనం'గా భావిస్తున్నట్టు కనిపిస్తోంది. "మాపై దాడులు జరిగినప్పుడు మేం భరించాం, ఇప్పుడు మా టైమ్ వచ్చింది" అనే పగతో రగిలిపోతున్న కేడర్, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పితే, పెట్టుబడులు రావు సరి కదా.. ఉన్న కంపెనీలు కూడా తరలిపోయే ప్రమాదం ఉంది. కేడర్ చేసే ఇటువంటి పనులు చివరకు ప్రభుత్వంపైనే మచ్చ తెస్తాయి.ఇది కేవలం ఒక పార్టీ కార్యకర్తల ఉద్రేకం మాత్రమే కాదు, రాష్ట్ర ప్రతిష్టకు
సంబంధించిన అంశం. ఈ విషయంలో చంద్రబాబు, లోకేశ్ తక్షణమే జోక్యం చేసుకోవాలి. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, అరాచకాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని కఠిన సందేశం పంపాలి. గత ప్రభుత్వ అవినీతిపై లేదా దాడులపై విచారణ జరిపి, చట్టబద్ధంగా శిక్షించాలే తప్ప వీధి పోరాటాలు పరిష్కారం కావు. ప్రతిపక్షాలు కూడా నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. బూతు పురాణాలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం వల్ల నష్టపోయేది వారే అని గ్రహించాలి.ప్రజలు మార్పును కోరుకుని ఓటేశారు. ఆ మార్పు అభివృద్ధిలో, పరిపాలనలో కనిపించాలే తప్ప దాడులలో కాదు. రాష్ట్రం వల్లకాడు కాకుండా ఉండాలంటే, ప్రభుత్వం తన ఉక్కుపాదాన్ని అరాచక శక్తులపై మోపాలి. అది ప్రతిపక్షమైనా, స్వపక్షమైనా సరే! శాంతియుత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాల్సిన బాధ్యత ఇప్పుడు పాలకుల భుజస్కంధాలపై ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మరో వివాదంలోమంచు ఫ్యామిలీ

**తిరుపతి, ఫిబ్రవరి 4, పెన్ పవర్:** మంచు మోహన్ బాబు, మంచు విష్ణు మరోసారి వార్తల్లోకి ఎక్కారు. తిరుపతి లో మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ ఎఫ్ ఐ సంఘం వాళ్ళను కిడ్నాప్ చేయించారని మోహన్ బాబు, మంచు విష్ణు, సతీష్ లపై తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. రీసెంట్ గానే రేణుగుంట విమానాశ్రయం లో పోలీసులు సతీష్ ని అదుపులోకి తీసుకున్నారు. మరి ఇప్పుడు మోహన్ బాబు, మంచు విష్ణులను కూడా అదుపులోకి తీసుకుంటారో లేదో చూడాలి. పూర్తి వివరాల్లోకి వెళ్తే మోహన్ బాబు యూనివర్సిటీ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని చాలా కాలం నుండి ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. మోహన్ బాబు చిన్న తనయుడు మంచు మనోజ్ కూడా ఈ విషయం పై పెద్ద పోరాటమే చేసాడు. కొట్లాట వరకు వెళ్లి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది.అయితే రీసెంట్ విద్యార్థి సంఘాలు కూడా మోహబ్ బాబు యూనివర్సిటీ ఎదుట ధర్నాలు చేయడం మొదలు పెట్టాయి. విద్యార్థుల నుండి అన్యాయంగా అధిక ఫీజులు వసూలు చేసారని, తక్షణమే వాళ్లకు ఆ ఫీజులను తిరిగి చెల్లించాలని నేతలు డిమాండ్ చేశారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు తన బౌన్సర్ల చేత వాళ్ళను కిడ్నాప్ చేయించినట్టు తెలుస్తోంది. కారులో వచ్చిన మోహన్ బాబు బౌన్సర్లు సినీ ఫక్కీలో విద్యార్థుల సంఘాల నేతలను ఎక్కించుకొని, మోహన్ బాబు ఫామ్ హౌస్ లో బంధించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే మోహన్ బాబు ఫామ్ హౌస్ కి వెళ్లి విద్యార్థుల సంఘం నేతలను విడిపించి బౌన్సర్లను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. అయినప్పటికీ ఈ వ్యవహారం పై మోహన్ బాబు ఎలాంటి రెస్పాన్స్ కూడా ఇవ్వలేదు.విద్యార్థుల నుండి అక్రమంగా వసూలు చేసిన అదనపు ఫీజులను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ మోహన్ బాబు పట్టించుకోకపోవడం తో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యం లో వాళ్ళ బాధను అర్థం చేసుకున్న ాఖీ× సంఘం, మరియు ఇతర విద్యార్థుల సంఘాలు యూనివర్సిటీ వద్ద ధర్నా చేపట్టి విద్యార్థుల బాధని మోహన్ బాబు కి అర్థం చేసే ప్రయత్నం చేశారు. అలాంటి వాళ్లకు సర్దిచెప్పి పంపాల్సింది పోయి, అహంకారంతో ఇలా కిడ్నాప్ చేయడం అమానుషం అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఆ మూడు సీట్లు దక్కేదెలా

**విజయవాడ, ఫిబ్రవరి 4, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఒక లోటు ఉంది. రాష్ట్రమంతటా గెలిచామని ఆ పార్టీ భావిస్తోంది. కానీ ఓ మూడు చోట్ల మాత్రం ఆ పార్టీకి ఇప్పటివరకు విజయం దక్కలేదు. జగన్ ప్రభంజనంలో సైతం ఆ మూడు చోట్ల టిడిపి విజయం సాధించింది. విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల ప్రయోగాలు చేసింది. కానీ ఆ ప్రయోగాలు ఏవి ఫలించలేదు. ఎప్పటికప్పుడు అభ్యర్థులను మార్చింది. ఆ మార్పు ఎంతవరకు కూడా లాభం చేకూర్చలేదు. పైగా ఎంపీలుగా పోటీ చేసిన వైసీపీ నేతలకు అడ్రస్ లేకుండా పోయింది. రాజకీయ జీవితం లేకుండా పోయింది. ముఖ్యంగా విజయవాడ నుంచి పోటీ చేసిన ముగ్గురు నేతలు వైసీపీలో లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని చూస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎవరూ చిక్కడం లేదు. విజయవాడలో పోటీ అంటేనే నేతలు భయపడిపోతున్నారు.2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ బలమైన అభ్యర్థి అవుతారని భావించి.. పారిశ్రామికవేత్త కోనేరు ప్రసాద్ ను రంగంలోకి దించింది. అంతకు ముందు రెండు ఎన్నికల్లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఓడిపోవడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఎక్కువగా ఉంటుందని భావించింది. కానీ వైసీపీ లెక్కలు తప్పాయి. టిడిపి అభ్యర్థి కేసినేని నాని ఘనవిజయం సాధించారు. అయితే ఆ ఎన్నికల తరువాత కోనేరు ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు.2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అయితే అప్పట్లో కూడా విజయవాడ పార్లమెంటు స్థానం దక్కించుకోలేకపోయింది. రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కేసినేని నాని ఇక్కడ ఘనవిజయం సాధించారు. ఆర్థిక బలం ఉన్న పొట్లూరు వరప్రసాద్ ను రంగంలోకి దించింది. ఆయన ప్రముఖ నిర్మాతగా కొనసాగుతుండగా పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు జగన్. అయితే రాష్ట్రమంతటా ప్రభంజనం వీచింది కానీ .. విజయవాడలో మాత్రం టిడిపి అభ్యర్థి కేసినేని నాని గెలిచి పట్టు నిలుపుకున్నారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పొట్లూరు వరప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. క్రమేపి రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు.2024 ఎన్నికల్లో అనూహ్యంగా రెండుసార్లు ఎంపీగా పోటీ చేసి గెలిచిన కేశినేని నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అంతకుముందు రెండుసార్లు గెలిచేసరికి అదంతా తన చరిష్మ అన్నట్టు భావించారు. అయితే ఆయన పై టిడిపి అభ్యర్థిగా తమ్ముడు కేసినేని చిన్ని పోటీ చేసి గెలిచారు. దీంతో క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్లు కేశినేని నాని ప్రకటించారు. అయితే విజయవాడలో పోటీ చేస్తున్న వారంతా ఇలా రాజకీయాలకు గుడ్ బై చెప్పడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ గా మారింది. అక్కడ పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

## కాపు సామాజికవర్గం కోసం...

**ఏలూరు, ఫిబ్రవరి 4 పెన్ పవర్:** 2024 ఎన్నికల్లో వైసీపీ ఎందుకు పరాజయం పాలైందనే ప్రశ్నకు ఆ పార్టీ నేతలు, అనుచరులు వివిధ కారణాలు చెబుతున్నారు. కొందరు ఈవీఎంలు కారణమంటూ వ్యాఖ్యానించగా, మరికొందరు కూటమి పార్టీల ఐక్యత వల్ల ఓటమి వచ్చిందని అంటున్నారు. ఇంకొందరు సరైన ప్రచారం చేయలేకపోయామని స్వయంగా ఒప్పుకుంటున్నారు. బలమైన మీడియా ప్రభావం, చంద్రబాబు రాజకీయ వ్యూహాలే కారణమని విమర్శించే వర్గం కూడా ఉంది. ఇవన్నీ కొంతవరకు నిజమే కావచ్చు. కానీ అంతకంటే లోతైన సామాజిక, రాజకీయ అంశాలు కూడా ఈ ఓటమికి కారణమయ్యాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రభావం ఎప్పటినుంచో కీలకం. ముఖ్యంగా గోదావరి జిల్లాలు రాష్ట్ర రాజకీయ దిశను నిర్ణయించే స్థాయిలో ఉంటాయి. 2024 ఎన్నికల్లో అదే జరిగింది. ఈ ప్రాంతంలో బలమైన కాపు సామాజిక వర్గం ఈసారి వైసీపీకి వ్యతిరేకంగా నిలిచింది. వారు పెద్ద ఎత్తున జనసేన వైపు మొగ్గు చూపారు. దీనికి ప్రధానంగా పవన్ కళ్యాణ్ ఆకర్షణ ఒక కారణంగా చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు అవసరానికి మించి పవన్‌పై విమర్శలు చేయడం వల్ల న్యూట్రల్ ఓటర్లు కూడా దూరమయ్యారని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. దాని ఫలితంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీకి ఒక్క ఎమ్మెల్యే లేదా ఎంపీ సీటు కూడా దక్కలేదు.చరిత్రను చూస్తే కాంగ్రెస్ టీడీపీ ( పోటీ ఉన్న రోజుల నుంచే గోదావరి ప్రాంతాల్లో టీడీపీకి బలమైన పట్టు ఉంది. అప్పట్లో కొంతవరకు కాంగ్రెస్‌కు కూడా ఆధారం ఉండేది. ఇప్పుడు జనసేన కలిసి రావడంతో ఈ రెండు పార్టీల కలయిక మరింత బలపడింది. యాభై శాతానికి మించిన ఓటు బ్యాంకుతో ఈ జిల్లాలు కూటమికి కంచుకోటలుగా మారాయని అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 నెలలు గడిచినా, అక్కడ వైసీపీ గ్రాఫ్ ఆశించిన స్థాయిలో పెరగలేదన్న మాట వినిపిస్తోంది.ఎన్నికల అనంతరం కాపు వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు వైసీపీని వీడడం కూడా పార్టీకి దెబ్బగా మారింది. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుజనసేనలో చేరారు. ఇలాంటి పరిణామాలతో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి పెరిగిందని అంటున్నారు.ఇటీవల రామచంద్రాపురం కు చెందిన రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ( పార్టీ మారతారన్న ప్రచారం ఊపందుకుంది. తన కుమారుడికి భవిష్యత్తులో టికెట్‌పై స్పష్టత లేకపోవడం, అలాగే వైసీపీలో గెలుపు అవకాశాలపై సందేహాలు కారణాలుగా చెబుతున్నారు. ఇదే సమయంలో వంగా గీత (, ముద్రగడ కుటుంబం వంటి నేతల విషయంలో కూడా పుకార్లు వినిపిస్తున్నాయి.

# ఇక బెంగళూరు ఆరుగంటలే

**కర్నూలు, ఫిబ్రవరి 4, పెన్ పవర్:** ఏపీలో నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయి. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగి ఇటీవల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకు కనెక్టివిటీకి సంబంధించి ప్రాజెక్టులపై ఆరా తీశారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలో 167కే హైవే పనులు వేగవంతం చేశారు. ఈ నేషనల్ హైవే అందుబాటులోకి వస్తే బెంగళూరు తర్వగా వెళ్లొచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో బెంగళూరుకు కనెక్ట్ చేసే కీలకమైన నేషనల్ హైవే (167కే) పనులు స్పీడ్ అందుకున్నాయి. ప్రస్తుతం నంద్యాల నుంచి కోవెలకుంట్ల మీదుగా నొస్సం వరకు 62 కిలో మీటర్ల హైవే పనులు చేపట్టారు.. అక్కడి నుంచి జమ్మలమడుగు కడప రోడ్డుకు కనెక్ట్ చేయనున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే.. 60 నుంచి 65 కిలో మీటర్ల దూరం తగ్గుతుందని.. బెంగళూరుకు 6 గంటల్లోపు వెళ్లొచ్చంటున్నారు.ఈ జాతీయ రహదారి 167కే నిర్మాణం కోసం 691.81 కోట్లు విడుదల చేశారు.. మొత్తం 486 ఎకరాల భూమిని సేకరించారు. నంద్యాల జిల్లాలోని ఆరు మండలాల్లోని (కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, నంద్యాల, సంజామల, గోస్పాడు) 22 గ్రామాల మీదుగా వెళుతోంది. మూడుచోట్ల బ్రిడ్జిలు.. అలాగే 158 చోట్ల కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. ఈ హైవేలో



నాలుగు ప్రాంతాల్లో బైపాస్‌లు (కోవెలకుంట్ల, రైతునగరం, నొస్సం, గోస్పాడు) కూడా నిర్మిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నాటికి ఈ బైపాస్‌లు, కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తవుతాయని భావిస్తున్నారు. బైపాస్‌లు అందుబాటులోకి వస్తే నంద్యాల నుంచి నొస్సం గంటలోపే వెళ్లొచ్చు.ఈ హైవే పూర్తిచేస్తే కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలకు బెంగళూరుతో కనెక్టివిటీ పెరుగుతుంది. ఎందుకంటే రెండు జిల్లాల నుంచి బెంగళూరుకు వెళ్లేవారిలో.. ఐటీ ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్లేవారు, వ్యాపారులు ఉంటారు. వారందరికి ప్రయాణ సమయం తగ్గుతుంది. గతంలో బెంగళూరు వెళ్లాలంటే అవుకు, కొలిమిగుండ్ల మీదుగా తాడిపత్రి, అనంతపురం మీదుగా వెళ్లేవారు.

అదే 167కే జాతీయ రహదారి అందుబాటులోకి వస్తే.. జమ్మలమడుగు, ముద్దనూరు మీదుగా తాడిపత్రి హైవేలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా బెంగళూరుకు త్వరగా వెళతారు. అలాగే ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిది కూడా కర్నూలు జిల్లా కావడంతో ఆయన కూడా ఈ హైవే పనుల్ని వేగవంతం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. మొత్తం మీద బెంగళూరు వెళ్లేవారికి కీలకమైన హైవే పనులు ఊపందుకున్నాయి.

# వైసీపీకి వరుస షాకులు



**నెల్లూరు, ఫిబ్రవరి 4, పెన్ పవర్:** ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మరో ఇద్దరు నేతలపై కేసులు నమోదయ్యాయి. మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. సీఎం చంద్రబాబు, సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాకాణిపై కేసులు నమోదు కాగా.. పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లి నోటీసులు అందజేశారు.ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు అధికార, విపక్ష పార్టీల మధ్య నిప్పు రాజేసింది. దీంతో మాటల తూటాలు, ఇళ్లపై దాడులు, కేసులు.. ఇలా ఏపీ రాజకీయం మొత్తం వేడెక్కిపోయింది. ఈ క్రమంలోనే విపక్ష వైసీపీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా మరికొందరు మాజీ మంత్రులు కూడా కేసులు, నోటీసులతో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి.తాజాగా మాజీ మంత్రి విడదల రజినీపై కేసు నమోదైంది. జనవరి 30వ తేదీన విడదల రజిని అనుచరులు, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు విడదల రజినీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజినితో పాటుగా 21 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసు నమోదు చేశారు.మరోవైపు వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు.. ఆయనకు నోటీసులు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు ఆధారంగా.. కాకాణిపై కేసులు నమోదయ్యాయి. నెల్లూరు గ్రామీణం, మనుబోలు, పొదలకూరులో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.అటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత బొల్లా బ్రహ్మనాయుడుపైనా కేసు నమోదైంది. వినుకొండ పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడు మీద కేసు నమోదు చేశారు. జనవరి 31వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో బొల్లా బ్రహ్మనాయుడు, ఇతర వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోపులాట జరగ్గా.. ఓ కానిస్టేబుల్‌ను వైసీపీ నేతలు తోసేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడినట్లు చెప్తున్నారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగానే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా 27 మంది వైసీపీ నేతలపై వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్లాన్ వర్కౌటవుతుందా

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో ప్రజల నుంచి స్పందన రావడం లేదు. తమ పార్టీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే గతంలో జగన్ ఇలాంటి దాడుల విషయంలో వ్యవహరించిన తీరును ఇప్పటికీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. వారికి గుర్తు లేకపోతే సోషల్ మీడియా గుర్తు చేస్తోంది. బీపీలు వస్తే పార్టీ కార్యకర్తలు, అభిమానులు దాడి చేస్తారు అన్న జగన్ మాటను ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. అప్పట్లో టిడిపి నేత ఒక్కరూ బోస్ డీకే అనే పదాన్ని వాడారు. దానిని విచిత్రమైన బూతుగా మార్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. చివరకు జగన్మోహన్ రెడ్డి అదే మాటను వక్రీకరిస్తూ.. తనను అంత మాట అంటే అభిమానులకు బీపీ వచ్చి ఆ టిడిపి నేత ఇంటిపై పడ్డారని.. అందులో ఎంత మాత్రం తప్పు లేదని తేల్చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియా సమక్షంలో, పోలీసుల సమక్షంలో చంద్రబాబుపై బూతు పదం ప్రయోగించారు. ఇప్పుడు కూడా బీపీ వచ్చింది అని చంద్రబాబు ప్రకటించలేదు. ఎంతవరకు ఆయన సంయమనం పాటించమని పార్టీ శ్రేణులను కోరేరే తప్ప ఇలా సమర్థించలేదు. అయితే తాజా పరిణామాలతో జగన్ వైఖరిని మరోసారి ప్రజల ముందు ఉంచుతోంది సోషల్ మీడియా. అయితే ఈ ఘటనతో పొలిటికల్ సెంటిమెంటు రగిలించాలని వైసీపీ భావించింది. కానీ దానికి ఎంత మాత్రం ప్రజలు అవకాశం ఇవ్వడం లేదు.మొన్నటికి మొన్న కల్తీ మద్యం వ్యవహారం జరిగింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వైసీపీ నేతలే ప్లాన్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రధానంగా మాజీ మంత్రి జోగి రమేష్ పేరు బయటకు వచ్చింది. ఈ కుట్రలో ఆయన భాగస్వామ్యం అయ్యారని నిర్ధారణ కావడంతో కోర్టు రిమాండ్ విధించింది. ఆ కేసు విచారణ అలా కొనసాగుతుండగానే ఆయన బెయిల్ పై బయటకు వచ్చారు. ఇప్పుడు అదే నేత నిత్యం లోకేష్ పై విరుచుకు పడుతూనే ఉన్నారు. అంబటి రాంబాబు కంటే దారుణంగా వ్యాఖ్యానాలు చేశారు. అయితే జోగి రమేష్ ఇంటి పై దాడి జరిగింది. కానీ ప్రజల నుంచి మాత్రం సానుభూతి లభించడం లేదు. అంబటి రాంబాబు ఇంటిపై
దాడి విషయంలో కూడా ప్రజలు లైట్ తీసుకుంటున్నారు. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు అత్యంత వివాదాస్పదులే. ఈ ఘటనల ద్వారా వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం అంటే అంతకంటే మూర్ఖత్వం ఉండదు. వారి వల్ల మరింత చెడ్డ పేరు వస్తుందే కానీ.. ప్రజలు మాత్రం గుర్తించే ఛాన్స్ లేదు. దానిని జగన్ గుర్తించడం లేదు.ఏదైనా ప్రజా సమస్యలపై పోరాటం చేయవచ్చు కదా. సీనియర్ నేతలను ముందు పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించవచ్చు కదా? అయితే దానిని వదిలేసి ఇలా అంబటి రాంబాబు, జోగి రమేష్ లాంటి వారితో రాజకీయాలు చేయాలనుకోవడం మూర్ఖత్వమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు ఇటువంటి వారితో రాజకీయం చేస్తామంటే హర్షించరంటున్నారు. ఎందుకంటే రాజకీయాల్లో వీరు వ్యవహరించిన తీరు తెలిసినదే. అధికారంలో ఉన్నప్పుడు వీరు ఎంతలా తెగించి, దూకుడుగా వ్యవహరించారో తెలియనిది కాదు. అటువంటివారితో రాజకీయాలు చేయడం ఎంత మాత్రం సహేతుకం కాదని పార్టీలో సీనియర్ నేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి వారిద్దరిపై ఆధారపడి, ఆ రెండు ఘటనలపై పోరాటం ప్రారంభించడం అనేది నిజంగా సాహసమే.

# ఒక్క పటిష్ట జట్టు కూడా లేదు: వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాకు ఇంత ఈజీ డ్రానా



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ కప్ లాంటి మెగా ఈవెంట్ అనగానే ఆస్ట్రేలియాకు ఎక్కడ లేని పూనకం వస్తుంది. ద్వైపాక్షిక సిరీస్ లు ఎలా ఆడినా వరల్డ్ లో తమలోని మరో కోణాన్ని చూపిస్తారు. ఐసీసీ ట్రోఫీలంటే ఈజీగా గెలిచే ఆస్ట్రేలియా మరో ట్రోఫీపై కన్నేసింది. ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు రంగం సిద్ధమైంది. మరో మూడు రోజుల్లో ఈ టోర్నీ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నీలో ఆతిధ్య జట్టు ఇండియాతో పాటు ఆస్ట్రేలియా కూడా టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. షెడ్యూల్ ప్రకారం ఆస్ట్రేలియా తమ గ్రూప్ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలో ఆడాల్సి ఉంది. దీంతో ఇప్పటికే ఆసీస్ జట్టు కొలంబోకు చేరుకుంది. ఫిబ్రవరి 11న ఐర్లాండ్‌తో వరల్డ్ కప్ పోరును ఆస్ట్రేలియా స్టార్ట్ చేయనుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వే, ఫిబ్రవరి 16న శ్రీలంక, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. ఇక్కడ ఒక విషయం గమనిస్తే ఆస్ట్రేలియా ఉన్న గ్రూప్-బి లో అన్ని చిన్న జట్లే ఉన్నాయి. ప్రతి గ్రూప్ లో రెండు పెద్ద జట్లు ఉన్నప్పటికి గ్రూప్-బి లో మాత్రం ఆస్ట్రేలియాకు తిరుగులేకుండా పోయింది. జింబాబ్వే, ఒమన్,ఐర్లాండ్ జట్లు ఆసీస్ కు కనీస పోటీ ఇచ్చే దశలో లేవు. శ్రీలంక కూడా ఇటీవలే ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ ఓడిపోయి ఢీలా పడింది. స్థాయికి తగ్గట్టుగా ఆడితే గ్రూప్ 'బి' లో ఆస్ట్రేలియా ఈజీగా నాలుగు మ్యాచ్ లు గెలిచి అలవోకగా సూపర్-8 బెర్త్ కన్ఫర్మ్ చేసుకునేలా ఉంది. అసలే ఐసీసీ టోర్నీలంటే చెలరేగి ఆడే ఆస్ట్రేలియాకు తమ గ్రూప్ లో చిన్న జట్లు వేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ గ్రూప్ పై క్రికెట్ ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవలే శ్రీలంకలో ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ తమ జట్టు టీ20 వరల్డ్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. స్టార్ ఆటగాళ్లు స్టార్క్, కమ్మిన్స్ అందుబాటులో లేకపోయినా ఆస్ట్రేలియా జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తుంది. 2026, ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా శనివారం (జనవరి 31) తమ తుది జట్టును ప్రకటించింది. 15 మంది పేర్లతో కూడిన టీమ్‌ను అనౌన్స్ చేసింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం ఆసీస్ ఇప్పటికే తమ తాత్కాలిక జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. వివిధ కారణాలతో తాత్కాలిక జట్టులో పలు మార్పులు చేస్తూ శనివారం తుది జట్టును ప్రకటించింది.

ఈ టీమ్‌లో ప్రధానంగా రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ మెగా టోర్నీకి దూరం కాగా అతడి స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌ను ఎంపిక చేసింది. ఇక, తాత్కాలిక జట్టులో ఉన్న మాట్ షార్ట్‌ను తప్పించి అతని స్థానంలో మాట్ రెన్షాను జట్టులోకి తీసుకుంది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

**2026 టీ20 వరల్డ్ కప్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా

# నాలుగైదు రోజుల్లో పాకిస్థాన్ దారికొస్తుంది: రవిచంద్రన్ అశ్విన్



- మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఉందన్న రవిచంద్రన్ అశ్విన్
- మ్యాచ్ జరగకుంటే పాకిస్థాన్ భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక
- ఇరుజట్ల మధ్య తటస్థ వేదికల్లో మ్యాచ్‌లు కాబట్టి వేదిక సమస్య కాదని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట పాకిస్థాన్ వివాదం వేళ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాకిస్థాన్ మధ్య వంద శాతం మ్యాచ్ జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగైదు రోజుల్లో దాయాది దేశం దారికి వస్తుందని అభిప్రాయపడ్డాడు.వంద శాతం ఇరుదేశాల మధ్య మ్యాచ్ జరుగుతుందని ఆయన అన్నాడు. ఒకవేళ పాకిస్థాన్, భారత్ మధ్య మ్యాచ్ జరగకుంటే ఆ దేశం భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడు. బ్రాడ్‌కాస్టర్లు కూడా పెద్ద మొత్తంలో నష్టపోతారని, ఆ ప్రభావం అన్ని దేశాల క్రికెట్ బోర్డులపై పడుతుందని అన్నాడు. ఐసీసీ సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వస్తుందని పేర్కొన్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) కోసం విదేశీ ఆటగాళ్లకు ఎన్ఓసీలు రావని చెప్పాడు.భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తటస్థ వేదికల్లో పోటీ పడుతున్నాయని, కాబట్టి ఇక్కడ ఇరుదేశాల మధ్య మ్యాచ్‌లకు వేదిక అనేది కారణం కాదని పేర్కొన్నాడు. ఒక ప్రత్యర్థితో ఆడనని చెప్పడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నాడు. పాకిస్థాన్‌కు ఆ దేశమే శత్రువని, ఇందుకు వారి మైండ్ సెట్ కారణమని అన్నాడు. కాగా, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచ కప్ 2026 భారత్, శ్రీలంక వేదికగా జరగనుంది. అయితే బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాకిస్థాన్ ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది.

# టీ20 వరల్డ్ కప్ పై ధోనీ ఏమన్నారంటే..!

- ఈసారి అన్నీ ప్రమాదకరమైన జట్లే ఆడుతున్నాయన్న ధోనీ
- టీమ్ ఇండియా మరింత ప్రమాదకరమైన జట్టని వ్యాఖ్య
- పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న ఈ పొట్టి ప్రపంచకప్ విజేతగా నిలవబోయే జట్టు ఏదనే దానిపై మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో ధోనీ మాట్లాడుతూ భారత జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి టీ20 వరల్డ్ కప్ లో పాల్గొంటున్న జట్లన్నీ ప్రమాదకరమైనవేనని చెప్పారు.అయితే, అన్ని జట్లలోకి భారత్ మరింత ప్రమాదకరమైన జట్టు అని, మన కుర్రాళ్లు అద్భుతమైన ఫామ్ లో ఉన్నారని చెప్పారు. పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, భారత జట్టులోని ఆటగాళ్లు అందరికీ ఒత్తిడిలో ఆడిన అనుభవం పుష్కలంగా ఉందని అన్నారు. ఎవరు ఏ పాత్ర పోషించాలో జట్టులోని సభ్యులకు స్పష్టంగా తెలుసని ధోనీ చెప్పారు. మంచి జట్టుకు ఉండాల్సిన లక్షణాలన్నీ టీమ్ ఇండియాలో ఉన్నాయని వివరించారు.

**అదే భయపెడుతోంది..**

మ్యాచ్ జరిగే వేదికల్లో వాతావరణం తనను కలవరపరుస్తోందని ధోనీ చెప్పారు. శీతాకాలం కావడంతో కొన్ని నగరాల్లో మంచు కురుస్తోందని, మ్యాచ్ పై దీని ప్రభావం చాలా ఉంటుందని వివరించారు. ఇది చాలా విషయాలను ప్రభావితం చేస్తుందని, తాను ఆడుతున్న సమయంలోనూ డ్యూ (మంచు) అంటే భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. ఇలాంటి సమయంలో టాస్ కీలక పాత్ర పోషిస్తుందని ధోని చెప్పుకొచ్చారు.

సాక్షి మాలిక్ యొక్క ఎఫర్ట్‌లెస్ జనవరి గ్లో



# నాని 'డబుల్' దూకుడు.. జోష్ కొనసాగించడం పక్కానా?



నేచురల్ స్టార్ నాని అంటే టాలీవుడ్ ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది సహజమైన నటన, కథలకు ప్రాధాన్యత ఇచ్చే సెలెక్షన్. కెరీర్ ప్రారంభం నుంచే బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్ తో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నాని, ఇప్పుడు స్టార్ హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ తనదైన ముద్ర వేస్తున్నారు. హీరోగా వరుస విజయాలు సాధిస్తున్న ఆ స్టార్, నిర్మాతగా కూడా అదే జోష్ కొనసాగిస్తారా అన్న ఆసక్తి ఇండస్ట్రీలో పెరుగుతోంది. దసరాతో మాస్ అవతార్ లో అదరగొట్టిన నాని, హాయ్ నాన్నతో ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకులను కట్టిపడేశారు. ఆ తర్వాత కూడా వరుస హిట్స్ అందుకున్నారు. భిన్నమైన కథలను ఎంచుకుంటూ హిట్స్ అందుకోవడం ఆయన ప్రత్యేకత. ఇప్పుడు ది ప్యారడైజ్ వంటి భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్ట్ తో మరోసారి కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు.హీరోగా ఆయన కెరీర్ స్పీడ్ చూస్తుంటేడ మరో లెవల్ కు వెళ్లేలా కనిపిస్తోంది. ఇదే సమయంలో నిర్మాతగా కూడా నాని తీసుకుంటున్న నిర్ణయాలు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ పై కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తూ కొత్త దర్శకులు, కొత్త కథలకు వేదిక కల్పిస్తున్నారు నాని. ఇప్పటికే హిట్ ఫ్రాంచైజ్ తో థ్రిల్లర్ జానర్ లో మంచి బ్రాండ్ క్రియేట్ చేశారు. ప్రతి పార్ట్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తూ కమర్షియల్ సక్సెస్ సాధించింది.

అలాగే చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద లాభాలు తెచ్చిపెట్టింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ చిత్రం 2025లో అత్యధిక లాభాలు సాధించిన చిన్న చిత్రాల్లో ఒకటిగా నిలవడం విశేషం. దీంతో నిర్మాతగా నాని కథలపై పెట్టే నమ్మకం, ప్లానింగ్ ఎంత పక్కాగా ఉందో మరోసారి రుజువైంది. 2026లో నిర్మాతగా నాని నుంచి ఎలాంటి సినిమాలు లేకపోయినాడ 2027 కోసం మాత్రం భారీ ప్లాన్ రెడీ చేస్తున్నారట.ఒకేసారి మూడు ప్రాజెక్టులను లైనప్ లో పెట్టడం విశేషం. అందులో ఒకటైన హిట్ 4లో తమిళ స్టార్ కార్తీ హీరోగా నటించనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కనున్న ఆ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. కోర్ట్ దర్శకుడు రామ్ జగదీష్ తో మరో సినిమా ప్లాన్ చేస్తుండగా, దుల్కర్ సల్మాన్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయి.

తన సోదరి దీప్తి ఘంటా దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నిర్మించబోతున్నారు నాని. మొత్తానికి హీరోగా వరుస హిట్స్ తో దూసుకుపోతున్న నానిడ నిర్మాతగా కూడా అదే సక్సెస్ ట్రాక్ కొనసాగిస్తారా అన్న చర్చ మొదలైంది. కథలపై నమ్మకం, కొత్త టాలెంట్ కు అవకాశం, కంటెంట్ కు ప్రాధాన్యత.. ఇవన్నీ చూస్తుంటే వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ నుంచి మరోసారి విజయాల పరంపర కొనసాగడం ఖాయమే అనిపిస్తోంది. హీరోగానే కాదు.. నిర్మాతగానూ నాని డబుల్ దూకుడు చూపించడానికి సిద్ధమయ్యారనే చెప్పాలి.

పాలక్ తివారీ యొక్క బ్లాక్ గ్లామ్ మూమెంట్



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965